క్లుప్తంగా

వేంకటేశ్వర స్వామి ఆలయంలో కలశాభిషేకం



పూజలో పాల్గొన్న భక్తులు

పాల్వంచ: మినీ బిర్లా మందిర్‌గా పేరుగాంచిన పట్టణంలోని ప్రముఖ నవభారత్ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న చిరునక్షత్ర మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఆలయ ప్రధాన అర్చకులు ఎస్.శేషాచార్యులు అధ్వర్యంలో 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. 25వ తేదీ సాయంత్రం స్వామి వారి ఊంజల్ సేవ, 26న ఉదయం వేంకటేశ్వర తిరునక్షత్ర లక్ష్య తులసీ పుష్పార్చన, విశేష ప్రసాద నివేదన, పండితులకు సన్మాన కార్యాక్రమం, సాయంత్రం 5.30గంటలకు శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు ముగింపు ఉంటుందని ప్రధాన అర్చకులు తెలిపారు.

'దిశ' కార్యాలయం ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే వనమా

సూపర్‌బజార్(కొత్తగూడెం): మహిళలు ఆదిపరాశక్తులని, మహిళలు లేనిదే మానవ మనుగడ లేదని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 35వ వార్డులో ఆదివారం దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కార్యాలయాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మాట్లాడుతూ.. ఆధునిక సమాజంలో అన్ని రంగాలలో మహిళలు అగ్రభాగాన నిలుస్తున్నారన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, కౌన్సిలర్లు రుక్మేంధర్ బండారి, వేణుగోపాల్, కోలాపురి ధర్మరాజు, దిశ కమిటీ నిర్వాహకురాలు వాసర్ల నాగమణి, రాష్ట్ర కార్యదర్శి సీతాకుమారి, జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



హాజరైన మాజీ, ప్రస్తుత ఉద్యోగులు, అధికారులు

ఇల్లెందు: సింగరేణి ప్రారంభం నుంచి నిన్నటి వరకు కొనసాగిన 21 ఇంక్లైన్ మైన్‌లో పని చేసిన పలువురు ఉద్యోగులు, అధికారులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాలుగు దశాబ్దాల అనుభూతులను నెమరవేసుకున్నారు. ఆదివారం జేకే సీఈఆర్ క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొనగా ముఖ్య అతిథిగా ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేట్ మాజీ జీఎం జగన్‌మోహన్‌రావు, ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ రామచందర్, జేటీటీ నాగేశ్వరరావు, రాములు, ఉద్యోగులు ఇమామ్, జయదేవ్, మంగపతిరావు, కందుల కొండలరావు, వెంకటేశ్వరరావు, శంకర్‌రావు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేరుతుంది

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం పట్టణంలో నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుతుందని 35వ వార్డు కౌన్సిలర్ రుక్మాంగధర్‌బండారి అన్నారు. ఆదివారం వార్డులోని ప్రజలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పట్టణంలోని 800 మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలను సోమవారం పంపిణీ చేయనున్నారని వివరించారు. పేదల పట్ల ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందన్నారు. నిరుపేదలకు పంపిణీ చేసే స్థలాల్లో సొంత ఇళ్ల నిర్మాణం చేసుకునేందుకు కూడా గృహలక్ష్మీ పథకం అమలు చేస్తుందన్నారు. సమావేశంలో రజనీకాంత్ బండారి, జానీ, వెంకట్, బన్సీలాల్, రూప, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్ నిర్మించారు.. వసతులు మరిచారు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరంలో సుమారు ఎనిమిదేళ్ల క్రితం కమ్యూనిటీ హాల్‌ను సుమారు రూ.45 లక్షలు ఖర్చు చేసి నిర్మించారు. కానీ కనీస మౌలిక వసతులు మరిచారని ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఏరియా అన్నారు. ఈ మేరకు ఆదివారం జనరల్ మేనేజర్ ఎం.శాలేం రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... కమ్యూనిటీ హాల్‌లో ప్రధానంగా డైనింగ్ హాల్, చుట్టూ ఫెన్సింగ్ లేక జంతువులు, కోతులతో ఇబ్బందిగా ఉందని, వాష్‌బేసిన్స్, సీలింగ్ ఫ్యాన్స్, లైటింగ్, ఓపెన్ గ్రౌండ్‌లో స్టేజ్ ఏర్పాటు చేయాలని, కార్ షెడ్డు, గేట్ వద్ద క్యాటిల్ ట్రాప్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన జీఎం త్వరలో కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

డంపింగ్ యార్డ్‌తో అవస్థలు

- కేటీపీఎస్ కాలనీల నుంచి చెత్త సేకరించి ఖాళీ స్థలంలో డంప్
- పేరుకు పోతున్న వ్యర్థాలు.. దుర్వాసన
- అనారోగ్యాల బారిన పడుతున్న సంజయ్‌నగర్ కాలనీవాసులు
- తరచూ చెత్తకు నిప్పు పెడుతున్న గుర్తు తెలియని వ్యక్తులు



డంపింగ్ యార్డుగా మారిన జెన్‌కో స్థలం

పాల్వంచ: పట్టణంలోని బీసీఎం రహదారి పక్కనే ఉన్న జెన్‌కో స్థలం డంపింగ్ యార్డ్‌గా మారింది. ఏళ్ల తరబడి ఈ స్థలంలో కేటీపీఎస్ నుంచి వెలువడే చెత్తను ట్రాక్టర్ల ద్వారా తెచ్చి ఇక్కడ డంప్ చేస్తున్నారు. దీంతో అక్కడ చెత్త భారీగా పేరుకపోయింది. కుళ్లి దుర్వాసన వెదజల్లుతోంది. ఈ చెత్త వల్ల పక్కనే ఉన్న సంజయ్‌నగర్ కాలనీవాసులు దుర్గంధాన్ని తట్టుకోలేకపోతున్నారు. పలువురు అనారోగ్యాల బారిన పడుతున్నారు.

రహదారి వెంట వెళ్లే వారికి సైతం ఇబ్బందిగా మారింది. ఇక గుర్తు తెలియని వ్యక్తులు తరచు చెత్తకు నిప్పు పెడుతుండటంతో మంటలు చెలరేగుతున్నాయి. మంటలు వ్యాప్తించిన ప్రతిసారీ కేటీపీఎస్, కొత్తగూడెం ఫైరింజన్లు వచ్చి ఆర్పివేస్తున్నారు. మంటలు భారీ ఎత్తున చెలరేగుతున్న సమయాల్లో కాలనీవాసులకు ముప్పు వాటిల్లుతుందోనని భయాందోళన చెందుతున్నారు. కాగా మంటలు ఆర్పివేసినా కూడా పొగ కమ్ముకోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గేటుకు తాళం వేయించని అధికారులు...

రహదారి పక్కనే సుమారు 5 ఎకరాల వరకు జెన్‌కో సంస్థకు స్థలం ఉంది. దీనికి రెండు వైపుల మాత్రమే ప్రహరీ నిర్మాణం ఉంది. సంజయ్‌నగర్ వైపు లేదు. కాగా ముందు భాగంలో గేటు ఏర్పాటు చేసినా లోపలికి రాకుండా తాళం వేయడం లేదు. కాగ పక్కనే ఉన్న జెన్‌కోకు చెందిన కేటీపీఎస్ కాలనీల నుంచి రోజువారీ సేకరించే వ్యర్థాలను ట్రాక్టర్లతో తెచ్చి ఈ ఖాళీ స్థలంలో డంప్ చేస్తున్నారు. కాలనీలో రెండు ఫంక్షన్ హాళ్లు ఉండగా అక్కడి వ్యర్థాలు కూడా ఇక్కడే వేస్తున్నారు. నవభారత్ వైపు నుంచి సైతం చెత్త తెచ్చి ఈ ఖాళీ స్థలంలోనే వేస్తున్నారు. దీంతో సంజయ్‌నగర్ కాలనీవాసుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ విషయంపై జెన్‌కో అధికారులకు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్తను వచ్చే దుర్గంధం, పొగ నుంచి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



డంపింగ్ యార్డులో మండుతున్న చెత్త

చెత్త డంప్‌తో ఇబ్బంది పడుతున్నాం



చెత్తను మున్సిపాలిటీ డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉండగా సంజయ్‌నగర్ కాలనీ పక్కనమున్న ఖాళీ స్థలంలో పడేస్తున్నారు.ఇంజినీర్లు, అధికారులు ఉండే కాలనీ నుంచి చెత్త తెచ్చి ఇక్కడ పడేయడం ఎంత వరకు సబబు. గుర్తు తెలియని వ్యక్తులు మంట పెడుతున్నారు. మంట, పొగను భరించలేకపోతున్నాం. – సునీల్, సంజయ్‌నగర్

అధికారులు చర్యలు తీసుకోవాలి



కేటీపీఎస్ ఉద్యోగులు ఉండే కాలనీ నుంచి వచ్చే చెత్తను పట్టణానికి దూరంగా వేయాలి. కానీ సంజయ్‌నగర్ కాలనీనివాసాల పక్కన పడేస్తున్నారు. రహదారి పక్కనే ఉండడం వల్ల బాటసారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. ఎంతో విలువైన స్థలాన్ని జెన్‌కో ఇతర అవసరాలకు వినియోగిస్తే బాగుంటుంది. – బొల్లం రఘు, సంజయ్‌నగర్

ఘనంగా బాలికల దినోత్సవం



పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థినులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం పట్టణ పరిధి రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో ఆదివారం ప్రపంచ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ.. ఆడపిల్లలతోనే ఇంటికి వెలుగు, ఆనందం అన్నారు. ఎవరైతే ఇద్దరు ఆడపిల్లలను పెంచి, పోషించి వారి కాళ్ల మీద వారు నిలబడేలా చేస్తే అల్లాహ్ వారికి స్వర్గాన్ని ప్రసాదిస్తాడని పేర్కొన్నారు. ఒక ఆడపిల్ల చదువు తరతరాల అభివృద్ధికి నాంది అని, బాలికల విద్యను ప్రోత్సాహించాలన్నారు. మహిళల పట్ల సత్ప్రవర్తన కలిగిన వారు దైవానికి ఇష్టమైన వారు అవుతారని తెలిపారు. ఆడపిల్లలను ఏ విషయంలోనూ తక్కువ చేయరాదని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్‌సుల్తానా, టీచర్లు, విద్యార్థులు రూమా, జబీన్, వాసంతి, స్పందన, అర్షియా, ఆయేషా లేఖ, రేష్మా హీనా పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ లెక్కలు చెప్పండి

టేకులపల్లి: సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, కాంట్రాక్టు కార్మికుల సీఎంపీఎఫ్ లెక్కలు తెలపాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ పీఎస్‌సీడబ్ల్యూయూ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్‌షావలీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టేకులపల్లి హైటెక్ కాలనీలో నిరసన తెలిపారు. సివిల్ విభాగం ఇన్‌చార్జ్ రాజేశ్‌కు వినతిపత్రం అందజేశారు. నాలుగు సంవత్సరాలుగా కార్మికుల జీతం నుంచి కట్ చేసినప్పటికీ నేటి వరకు సీఎంపీఎఫ్ లెక్కలు చూపకపోవడం శోచనీయమన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 1 నుంచి 10 వరకు జీఎం, పీఓ కార్యాలయాల ఎదుట, 13న హెడ్డాఫీస్ ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జరుపుల సుందర్, నాగమణి, జ్యోతి, షఫీ, భోజ్యా, రవి, బాబు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



ఇల్లెందురూరల్: నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

టేకులపల్లి: అంగన్‌వాడీలను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లతో సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారానికి 14వ రోజుకు చేరింది. అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని బీజేపీ నేత బోడ పూన్యా నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం టేకులపల్లిలో జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మె శిబిరానికి చేరుకుని సంఘీభావం తెలిపారు. వర్షం పడుతున్నప్పటికీ అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగించారు. కొండపల్లి శకుంతల, వై.ఇందిర, గుగులోత్ రాంచందర్, అయిత శ్రీరాములు, వై.పద్మావతి, రాజేశ్వరి, భద్రమ్మ, సంధ్యారాణి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 14వ రోజుకు చేరుకుంది. తహసీల్ ఎదుట చేపట్టిన నిరసన దీక్షలో చెవిలో పువ్వులు పెట్టుకొని ప్రభుత్వ వైఖరిని అంగన్‌వాడీ ఉద్యోగులు ఎండగట్టారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ, దేవేంద్ర, షాతియా, రాంబాయి, మమత, నాగలక్ష్మి, కారం పద్మ, యాకమ్మ, సోమలక్ష్మి పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్స్, ప్లంబర్ కమిటీ ఎన్నిక

టేకులపల్లి: ఎలక్ట్రికల్స్ అండ్ ప్లంబర్స్ యూనియన్ టేకులపల్లి మండల కమిటీ ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలో జరిగింది. అధ్యక్షుడిగా బండారు వైకుంఠం అలియాస్ శ్రీను, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, ఉపాధ్యక్షుడిగా రాజు, అడ్వైజర్‌గా నవీన్, కోశాధికారిగా రవీందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చరణ్‌పై కేసు ఎత్తివేయండి

ఇల్లెందు: ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ మీద చర్ల పోలీసులు పెట్టిన కేసును ఎత్తివేయాలని ప్రజాపంథా పట్టణ, డివిజన్ కార్యదర్శులు యాకుబ్‌షావలీ, నాయిని రాజు, జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, పీవైఎల్ జిల్లా కార్యదర్శి వాంకుడోతు అజయ్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. చలో భద్రాచలం కార్యక్రమంలో భాగంగా చర్లలో ప్రచారం చేస్తున్న చరణ్‌ను అక్రమంగా అరెస్టు చేసి అక్రమ కేసు బనాయించారని తెలిపారు. తప్పుడు కేసులతో ఉద్యమాలను ఆపలేరన్నారు.

జీఎంను కలిసిన కార్మిక సంఘం నేతలు



జీఎంను సన్మానిస్తున్న నాయకులు

ఇల్లెందు: ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం జీఎం జాన్ ఆనంద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం యూనియన్ నేత కె.సారయ్య ఆధ్వర్యంలో ఇటీవల నూతన కమిటీ ఏర్పాటైందని, కమిటీలోని ఆఫీసర్స్, బేరర్స్‌ను జీఎంకు పరిచయం చేశారు. జీఎంను కలిసిన వారిలో బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, దాసరి రాజారామ్, కె.వెంకటేశ్వర్లు, గడదాసు నాగేశ్వరరావు, సుందర్ ఉన్నారు.

ప్రత్యేక పూజలు.. అన్నదానం



చుంచుపల్లి: జీఆర్ బస్తీలో గణేష్ మండపంలో పూజలో పాల్గొన్న రంగాకిరణ్, తదితరులు

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల్లో కొలువుదీరిన బొజ్జ గణపయ్యకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఆదివారం ప్రజాప్రతినిధులు, దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల ఉత్సవ కమిటీల ఆధ్వర్యాన అన్నదానాలు ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడికి బైబై చెబుతూ.. డప్పు వాయిద్యాల నడుమ నృత్యాలు చేస్తూ సమీప వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



పాల్వంచ: వినాయకుడి మండపంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



ఇల్లెందురూరల్: బాలాజీనగర్‌లో అన్నదానం..



టేకులపల్లి: ముక్కంపాడు తండాలో...



ఇల్లెందు: పట్టణంలోని 2వ వార్డులో అన్నదానం ప్రారంభిస్తున్న చైర్మన్ డీవీ, కౌన్సిలర్ పద్మావతి

హామీలు అమలు చేస్తున్నాం..



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

టేకులపల్లి: అభివృద్ధికి కేరాఫ్ బీఆర్‌ఎస్ పాలన అని ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ అన్నారు. ఈ మేరకు ఆదివారం టేకులపల్లి మండలం టేకులపల్లి, బద్దుతండా, ఎర్రాయిగూడెం, ముక్కంపాడు, కిష్టారం, లచ్చగూడెం, సంపత్‌నగర్, చింతోనిచెలక, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు గ్రామ పంచాయతీల్లో ముమ్మరంగా పర్యటించారు. పలు సీసీ రోడ్లకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. మాట్లాడుతూ.. అభివృద్ధి పేరుతోనే బీఆర్‌ఎస్‌లో చేరారని, ఇచ్చిన హామీని కేసీఆర్ సహకారంతో నెరవేరుస్తున్నానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బి.వరప్రసాద్, బి.బాలు, కంభంపాటి చంద్రశేఖర్, శ్రీనివాస్‌చౌదరి, దళపతి శ్రీనివాస్‌రాజు, రామ, కిషన్, సత్యనారాయణ, శ్యాం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబానికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

ఇల్లెందురూరల్: ప్రతి కుటుంబానికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తూ సీఎం కేసీఆర్ ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మండలంలోని కొమరారం, మామిడిగూడెం గ్రామపంచాయతీలలో 100 కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే హరిప్రియ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు. పల్లెల్లో మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్నామని చెప్పారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు శీలం రమేష్, అమ్మంపాటి రేణుక, పీఏసీఎస్ చైర్మన్ మెట్టెల కృష్ణ, డైరెక్టర్లు పోలేపల్లి నాగేశ్వరరావు, లష్కర్, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, కోఆప్షన్ గాజీ, సర్పంచ్ తాటి మౌనిక, నాయకులు గిగ్గొర్ల శ్రీనివాస్, సృజన్, కుమార్, భాస్కర్, సుధీర్, చింటు, రోజా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల భద్రతపై అవగాహన



మాట్లాడుతున్న బొల్లం వెంకటేశ్వర్లు

ఇల్లెందు: ఓసీలో పని చేసే ఉద్యోగులు వాహనాలను తమకు కేటాయించిన స్థలంలోనే పార్కింగ్ చేసుకోవాలని జేకే ఓసీ పీఓ బొల్లం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఇల్లెందు ఏరియా జేకే ఓసీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈపీ ఆపరేటర్లు, లైట్ మోటార్ వాహనాల డ్రైవర్లు వారికి క్వారీలలో కేటాయించిన స్థలాల్లోనే నిలపాలని కోరారు. డ్రైవర్లు తమ వాహనాలను ప్రతిరోజూ ఫిట్‌నెస్ చెక్ చేసుకోవాలని సూచించారు. అతివేగంతో నడపవద్దన్నారు. వ్యక్తిగత పరికరాలైన టోపీలు, బూట్లు, రేడియం జాకెట్లు ధరించాలని, ఉద్యోగులు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ఇటీవల జరిగిన సేఫ్టీ వీక్‌లో మూడు కేటగిరీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గని మేనేజర్ పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, ఎస్ఈ నరసింహారావు, సీనియర్ పర్సనల్ అధికారి సుధాకర్, యూనియన్ నాయకులు ఎస్. రంగనాథ్, కోటయ్య, సంజీవచారీ, సేవ్యా, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ల సమ్మె నోటీసు



ఎమ్మెల్యేకు సమ్మె నోటీసు అందజేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు

ఇల్లెందురూరల్: ఈ–పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఆదివారం సమ్మె నోటీసును ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేత అరవింద్ మాట్లాడుతూ.. సాంకేతిక సమాచార వ్యవస్థను వినియోగించుకుంటూ గ్రామపంచాయతీలను మరింత శక్తివంతంగా తయారు చేసి, పారదర్శకతను జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం 2014-15లో ఈ పంచాయతీ వ్యవస్థను ప్రారంభించిందని గుర్తుచేశారు. ఈ వ్యవస్థలో కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న తమను ప్రభుత్వం జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌లో వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం సహకరించాలని ఎమ్మెల్యేను కోరినట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రానిపక్షంలో సమ్మె బాట తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు కిరణ్, నరేష్, లలిత, జరీనా, కృష్ణకుమారి, విశ్వరూప పాల్గొన్నారు.

'దళితబంధు'లో దళారులు

సుజాతనగర్: దళితబంధు పథకం మంజూరు కావాలంటే రూ.5 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. మండల వ్యాప్తంగా కూటికి లేని పేదలు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, డబ్బులు చెల్లిస్తేనే పథకం వర్తిస్తుందని దళారులు అక్రమాలకు పాల్పడుతున్నారంటూ మండలానికి చెందిన ఓ దళిత సంఘం సోషల్ మీడియాలో పెట్టిన పోస్టింగులు చక్కర్లు కొడుతోంది. అక్రమాలకు తావు లేకుండా అధికారులే లబ్ధిదారులను ఎంపిక చేయాలనే పోస్టింగులు వైరల్‌గా మారాయి. నగదు ఇచ్చేందుకు ఒప్పుకున్న లబ్ధిదారుల వద్ద నుంచి ఖాళీ ప్రాంసరీ నోటు, ఖాళీ చెక్‌ను దళారులు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయి. దీనిపై అధికారులు ఆరా తీసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నిరంతర శ్రామికుడు ముక్తార్ పాషా



మాట్లాడుతున్న సాధినేని వెంకటేశ్వరరావు

ఇల్లెందు: పీడిత ప్రజల రాజ్యం కోసం, కార్మికవర్గ నిర్మాణం కోసం నిరంతరం శ్రమించిన ముక్తార్ పాషా లేని లోటు తీరనిదని ఎస్ఓ కేంద్ర నాయకుడు, ఇఫ్టూ జాతీయ అధ్యక్షుడు సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఇల్లెందులో ముక్తార్‌పాషా 3 వర్ధంతి సభ పెన్షనర్ భవన్‌లో జరిగింది. పాషా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ.. ఇఫ్టూ కార్మికవర్గంలో సాధారణ కార్యకర్త నుంచి జాతీయ కమిటీ కార్యదర్శి వరకు ఎదిగాడని కొనియాడారు. సభలో ఎస్ఓ, ఇఫ్టూ నాయకులు జే.సీతారామయ్య, ఎండీ రాసుద్దీన్, మోకాళ్ల రమేష్, పోలు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: విప్లవ కార్మికోద్యమంలో ముక్తార్ పాషా సేవలు మరువలేనివని ఇఫ్టూ అనుబంధ తెలంగాణ టైల్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రాంసింగ్ అన్నారు. నెహ్రూనగర్‌లో ముక్తార్‌పాషా 3వ వర్ధంతి సభను ఆదివారం నిర్వహించారు. పాషా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మూతి రాంబాబు, లింగ్యా, దుర్గాప్రసాద్, సనప రాంబాబు, రాజమ్మ, సత్తిబాబు, సూదులు, సాంబ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

బాబోయ్ కుక్కలు...

రోజురోజుకు పెరిగిపోతున్న కుక్కల బెడదతో సుజాతనగర్ వాసులు హడలిపోతున్నారు. రోడ్లపైకి రావాలంటేనే భయబ్రాంతులకు గురవుతున్నారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారులు, వీధుల్లో కుక్కలు గుంపులుగా పాదచారులు, వాహనదారులపై దాడి చేస్తున్నాయి. ఇళ్ల ముందు ఆడుకుంటున్న చిన్నారులు, పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులపై దాడి చేస్తున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – సుజాతనగర్



ప్రశ్నించాల్సిన అధికారి : టి.వెంకటలక్ష్మి, ఎంపీడీఓ, సుజాతనగర్
ఫోన్ నంబర్: 6303023384